PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 100 | 21 మంగళవారం జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

# దేశం అనేక... విజయాలను నమోదు చేస్తోంది...

- సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి
- విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ




న్యూఢిల్లీ,జూలై20(ప్రజాసీమ)

పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. ...మిగతా 2 లో...

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం నేడు ఏపిలో అక్కడక్కడా వర్షాలు

(ప్రజాసీమ)

ఆంధ్రప్రదేశ్‌లో మంగళవారం పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నాలు, పిడుగులు, ఈదురుగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. పిడుగులు పడే సమయంలో చెట్ల కింద నిలబడవద్దని, అలాగే భారీ హోర్డింగులు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. అలాగే సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉన్నందున చిన్న పడవలతో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు అధికారులు సూచించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికార యంత్రాంగం జారీ చేసే సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్‌కు కొత్త రూపు

### నూతన వాహనాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలతో సేవలు అందించనున్న ప్రభుత్వం
ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలకు ఉచిత, సురక్షిత రవాణా
జీపీఎస్, ఏసీ, సీట్ బెల్టుల వంటి ఆధునిక సౌకర్యాలతో వాహనాల రూపకల్పన
ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలకు ప్రయోజనం చేకూరనున్న అంచనా

రాష్ట్రంలో మాతా--శిశు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం, 'తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు సురక్షితమైన, నాణ్యమైన రవాణా సౌకర్యం కల్పించేందుకు సిద్ధం చేసిన 500 నూతన వాహనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు.




## రామమందిర విరాళాల కేసు: రాజకీయం చేయవద్దని సుప్రీంకోర్టు హెచ్చరిక

- అయోధ్య విరాళాల దొంగతనం కేసును రాజకీయం చేయవద్దని సుప్రీంకోర్టు
- ఇది కేవలం నేరానికి సంబంధించిన సాధారణ కేసు అన్న ధర్మాసనం
- సీబీఐ విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్లపై కోర్టు విచారణ




యూపీ పోలీసుల దర్యాప్తుపై నివేదికను పరిశీలించిన సర్వోన్నత న్యాయస్థానం అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి మందిర విరాళాల దారిమళ్లింపు కేసును రాజకీయం చేయవద్దని సుప్రీంకోర్టు సోమవారం తీవ్రంగా హెచ్చరించింది. ఈ కేసులో సీబీఐ విచారణ జరిపించాలని, ట్రస్టు ఆర్థిక లావాదేవీలపై స్వతంత్ర ఆడిట్ నిర్వహించాలని కోరుతూ దాఖలైన పలు పిటిషన్ల విచారణఅని ధపై సమర్పించిన నివేదికను పరిశీలించిన తర్వాత తగిన ఆదేశాలు జారీ చేస్తామపణలతో ఈ వివాదం మొదలైంది. యూపీ ప్రభ్ను వివరాలను ప్రస్తుతం బహిర్గతం చేయలేమని ఆయన తెలిపారు. ఈ కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిగేలా సిట్‌ను పునర్వ్యవస్థీకరించే అంశంపై సూచనలు తీసుకోవాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. అయితే, తప్పుడు ప్రచారాలకు ఆస్కారం ఉంటుందన్న కారణంతో ఎఫ్ఐఆర్, దర్యాప్తు నివేదికలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలన్న అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించింది. పారదర్శకత కోసం పక్కాగా రికార్డులను నిర్వహించాలని స్పష్టం చేస్తూ, తదుపరి విచారణను వాయిదా వేసింది.

## సమస్యలపై గిరిజన సంఘాలతో త్వరలో ప్రభుత్వం చర్చలు

గిరిజన హక్కులకు ప్రథమ ప్రాధాన్యమిస్తాం...ఆందోళన పడకండి!

జీవో నెంబర్ 3 ప్రయోజనాలు దక్కేలా ప్రత్యామ్నాయాలు చూస్తున్నాం



ఉమ్మడి రాష్ట్రంలో తెచ్చిన జీవో నెంబర్ 3ను గత ప్రభుత్వం పరిరక్షించలేకపోయింది
జోన్-1లోకి అల్లూరి సీతారామరాజు జిల్లా, జోన్-2లోకి పోలవరం జిల్లాబాక్సెట్ విషయంలో ఆందోళన వద్దు...అవినీతితో అంతర్జాతీయ సమస్యగా మార్చారుఎస్టీల సంక్షేమం, అభివృద్ధిపై సిఎం చంద్రబాబు సమీక్షఅమరావతి, జూలై 20 (ఆర్ఎన్ఏ): రాష్ట్ర ప్రభుత్వం గిరిజన హక్కులకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని...ఈ విషయంలో గిరిజన ప్రజలు ఎటువంటి ఆందోళనకు, అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల ప్రజల సంక్షేమం,

## హంద్రీనీవాపై వైసిపి నేతల రాజకీయం

కాలువలపై మొసలి కన్నీరు కార్చొద్దు

మాజీమంత్రి పరిటాల సునీత హెచ్చరిక


శ్రీ సత్యసాయి జిల్లా,జూలై20(ప్రజాసీమ)



సూపర్ ఎల్‌నినో కాలంలో కూడా చాలా చోట్ల నీటి సమస్యలు ఉన్నా.. చెరువులలో నిండుగా నీరు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిది అని మాజీమంత్రి పరిటాల సునీత అన్నారు. గత ప్రభుత్వంలో గంప మట్టి కూడా ఎత్తివేయని వైసీపీ నాయకులు.. హంద్రీనీవా గురించి మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. హంద్రీనీవా ప్రాజెక్టు పొడవునా ఉన్న చెరువులను ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎంఎస్ రాజు, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. హంద్రీనీవా ప్రాజెక్టు పరిరక్షణ పేరుతో ఆదివారం ఆ కాలువను వైసీపీ నేతల బృందం పరిశీలించిన విషయం తెలిసిందే. హంద్రీనీవా కాలువల పరిశీలన పేరుతో వైసీపీ నేతల బృందం పర్యటనపై టీడీపీ ఎవ కాంట్రాక్టర్ చేశాడో చెప్పండని నిలదీశారు. నాసిరకం పనులు చూపితే అదే కాంట్రాక్టర్‌తో పనులను సరిచేయిస్తాం. క్షేత్రస్థాయిలో వైసీపీ నాయకులు నీటితో నిండిన చెరువులను చూసి ఆత్మవిమర్శ చేసుకోండని అంటూ ఎమ్మెల్యే హితవు పలికారు. వైసీపీలో రాజకీయ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి లాంటి నేతలు.. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రశంసిస్తున్నారని తెలిపారు. వైసీపీ.. పార్టీ మనుగడ కోసం పొరుగు జిల్లాల నుంచి నేతలను పిలిపించుకొని కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం

మంగళగిరిలో దశాబ్దాల ఇంటి స్థలాల సమస్యకు మంత్రి లోకేశ్ పరిష్కారం
'మన ఇల్లు -- మన లోకేశ్' కింద రెండో విడతలో 3 వేల మందికి పట్టాల పంపిణీ
ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారులకు పట్టాలు అందించనున్న మంత్రి
నిషేధిత జాబితాలోని భూములకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్లు జారీ
సుమారు రూ. 1,000 కోట్ల విలువైన భూములకు పేదలకు శాశ్వత హక్కులు



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా నెలకొన్న జఠిలమైన భూ సమస్యకు రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం చూపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం కింద రెండో విడతలో సుమారు 3,000 కుటుంబాలకు ఈ నెల 21, 22 తేదీల్లో శాశ్వత పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## పీపీపీ విధానంపై ప్రశ్నించే నైతిక హక్కు వైసీపీకి లేదు

-పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

అమరావతి, జులై 20(ప్రజాసీమ)



రామాయపట్నం పోర్టు పీపీపీ విధానంపై ప్రశ్నించే నైతిక హక్కు వైసీపీకి లేదని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. జగన్ సీఎంగా ఉన్న ఐదేళ్లలో ఈ విధానాన్ని ఎప్పుడైనా వ్యతిరేకించారా అని ప్రశ్నించారు గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను ప్రైవేట్ సంస్థకు విక్రయించినప్పుడు ఈ సిద్ధాంతాలు ఎక్కడికి వెళ్లాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. ని, కూటమి ప్రభుత్వం వచ్చాక 80.50% వరకు పూర్తి చేశాం అనాగా ఈ విధానంలోనే విజయవంతంగా పనిచేస్తున్నాయని గుర్తు చేసారు. రాబోయే రోజుల్లో 3 గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల అభివృద్ధికి రూ. 50 వేల కోట్లకు పైగా పెట్టుబడులు అవసరం అని పేర్కొన్నారు. పీపీపీ ద్వారానే పెట్టుబడులు, ఉద్యోగాలు, ప్రభుత్వ ఆదాయం మెరుగవుతాయని అన్నారు.

## అమిత్ షాతో ధర్మేంద్ర ప్రధాన్ భేటీ

- సిజెపిని చర్చలకు పిలిచిన జెపి నడ్డా

న్యూఢిల్లీ,జూలై20(ప్రజాసీమ)

సిజెపి కార్యకర్తల చలో పార్లమెంట్ పిలుపుతో ఢిల్లీలో ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. పార్లమెంట్ భవనం లోపల వీరి భేటీ జరిగినట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.



ప్రజాసీమ

# పార్లమెంట్ సమావేశాలు

**సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి**

**దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది**

**విక్రమ్ విజయవంతం..యువకుల నైపుణ్యం**

**పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ**

(ప్రజా సీమ) :

పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్-1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ పౌరుడు శు భాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.

## తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్‌కు

# కొత్త రూపు

ఈ సందర్భంగా వాహనాల రూపకల్పన, భద్రతా ప్రమాణాలు, ప్రయాణికులకు కల్పించిన సౌకర్యాలను సీఎం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా తల్లీబిడ్డల అవసరాలకు అనుగుణంగా వాహనాల్లో చేసిన మార్పులను అధికారులు ఆయనకు వివరించారు. ఈ సేవలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేలా వాహనాలపై రూపొందించిన బ్రాండింగ్ నమూనాలను పరిశీలించి, వాటికి ఆమోదం తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలను, వారి నవజాత శిశువులను, సహాయకులను ఉచితంగా, క్షేమంగా వారి ఇళ్లకు చేర్చడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. దీంతో పాటు, అధిక రక్తహీనతతో బాధపడే గర్భిణులు, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న గర్భిణులను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రులకు తీసుకురావడానికి కూడా ఈ వాహనాలను వినియోగించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 500 ౯ఖ౦/వీఖ౦ వాహనాల ద్వారా అందించే ఈ సేవలతో ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలు లబ్ధి పొందనున్నారని ప్రభుత్వం అంచనా వేస్తోంది.ఈ కొత్త వాహనాల్లో ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు పెద్దపీట వేశారు. వెనుక సీట్లలో సైతం సీటు బెల్టులు, బాలింతలు సులభంగా ఎక్కి దిగేందుకు వీలుగా ఫుట్‌రెస్ట్, ఎయిర్ కండిషనింగ్ (ఏసీ), ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక పరికరాలు వంటివి ఏర్పాటు చేశారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అనుసంధానించడం ద్వారా వాటి కదలికలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించనున్నారు. వాహనాలపై అధికారిక స్టిక్కరింగ్ పూర్తి చేసి, త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి వీరపాండ్యన్, జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘ ప్రతినిధుల వాక్యలను ఖండించిన రాష్ట్ర ఆర్ ఎస్ యు సహాయ కార్యదర్శి కంటేపల్లి నరేంద్ర

అమలాపురం, జూలై 20, (ప్రజా సీమ) :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం విద్యార్థుల కోసం విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రెవల్యూషనరీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఎప్పుడూ పోరాడుతుందని ఆర్ఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంటేపల్లి నరేద్ర పేర్కొన్నారు ఆదివారం అమలాపురం కార్యాల యంలో ఆయన మాట్లా డుతూ కొంతమంది వ్యక్తులు శనివారం వాగ్దేవి స్కూల్ లో ప్రెస్ మీట్ లో చేసిన మరొక విద్యార్థి సంఘం పై తప్పుడు వాక్యలు చేసారని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నారు. పాఠశాల భవ నాలు అన్నీ కూడా పెంకులతో ఉన్నాయని వర్షాలు వస్తే అవి కూలిపోయే ప్రమాదం ఉందని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని RSU గళం ఎత్తిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు పై నిరంతరం పోరాడుతుందని తెలిపారు.. జూలై18 శనివారం ప్రెస్ మీట్ పెట్టిన వ్యక్తులు RSU రిజిస్ట్రేషన్ ను ప్రశ్నించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయన మీడియా ముఖంగా ప్రదర్శించారు.అమలాపురంలోని అన్ని ఏపాఠశాలలకు సంఘం గురించి తన గురించి,విద్యార్థుల భవిష్యత్తు దృష్టి పెట్టుకొని మాత్రమే తాము పోరాటం చేస్తున్నాం కానీ, ఏ వ్యక్తులు చెప్పారో, ఏ వ్యక్తి చేపిస్తున్నట్టు చేస్తున్నవి అపోహాలు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. భారీ




వర్షాలు వస్తే ఆ పాఠశాల కూలిపోయే ప్రమాదం ఉందని, కొబ్బరి చెట్లు పడిపోతే ఏ విద్యార్థికి నష్టం కలగకూడదనేదే తమ ఉద్దేశ్యమని తెలిపారు. విద్యార్థుల సమస్యలను ఎవరు తెలియజేసిన విద్యార్థులు తరఫున పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సరేళ్ళ లోవరాజు, బులా లక్ష్మణ్, బొమ్మిడి నాగ చైతన్య,మెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఈఎస్ఐ కార్డుల పంపిణీ

**- మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఈఎస్ఐ కార్డులను ఎమ్మెల్యే షాజహాన్ బాషా పంపిణీ చేశారు.సోమవారం స్టానిక జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో మదనపల్లె పిహెచ్ఎఫ్ఎంఎస్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఈఎస్ఐ కార్డులను అందజేస్తూ,ప్రభుత్వం కార్మికుల పక్షాన ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు.పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.ఈ కార్డుల ద్వారా కార్మికులు మెరుగైన వైద్యసేవలు పొందే అవకాశం కలుగుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ రాధిక,లేబర్ ఆఫీసర్ ఇర్ఫాన్ హుసేన్,ఆసుపత్రి అధికారులు,ప్రజాప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతి నిధులు,నాయకులు,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## గణంగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. పుట్టిన రోజు వేడుకల

(ప్రజా సీమ) ::

జగ్గంపేట జన సేన పార్టీ ఇంచార్జీ తుమ్మల పల్లి రమేష్. జన్మ దిన వేడుకలు తన నివాసం రామచంద్ర పురంలో. గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోకవరం మండలం అధ్యక్షులు జన సేన నాయకులు. పదిలం మురళి అధిర్యంలో జన సేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని. ర్యాలీ గా గోకవరం నుంచి వెళ్ళి తుమ్మల పల్లి రమేష్ కి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల జన సేన నాయకులు నవ నాసి విష్ణు పాల్గొన్నారు తనకి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన జన సైనుకలకి ఇంచార్జీ బోజన ఏర్పాటులు చేశారు. రామచంద్ర పురం అంతా పండుగ వాతావరణం నెల కొంది. అధిక సంఖ్యలో నియోజక వర్గంలో ఉన్న జన సేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రజాస్వామ్య హక్కులపై ప్రభుత్వ, పోలీసుల ఉక్కుపాదం దుర్మార్గం

**నిర్బంధాలతో అణచాలని చూస్తే ఉద్యమం దావానలమై ఎగిసిపడుతుంది**

**ఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీవ్ర ఆగ్రహం**

చింతూరు, జూలై 20, (ప్రజా సీమ) :

ప్రజా సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడే హక్కును భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిందని, అయితే ఆదివాసీలు తమ హక్కుల రక్షణ కోసం రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన "ఆదివాసీ గర్జన"ను ప్రభుత్వం కుట్రపూరితంగా పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి అడ్డుకోవాలని చూడటం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ప్రభుత్వ ఈ నిరంకుశ పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదివాసి సంక్షేమ పరిషత్ (ASP) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పత్రికా పరంగా ప్రకటించారు. ప్రభుత్వం, పోలీసులు సృష్టించిన అరాచక నిర్బంధాలను, అడ్డంకులను బద్దలు కొట్టుకుంటూనే ఆదివాసీ గర్జన కార్యక్రమం అత్యంత విజయవంతం అయిందని ఆయన స్పష్టం చేశారు. శాంతియుత నిరసనలపై పోలీసులతో ఉక్కుపాదం మోపించడం పాలకుల చేతకానితనానికి పరాకాష్ట అని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని అధికరణ 19(1)(a) ప్రకారం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను, అధికరణ 19(1)(b) ప్రకారం ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సమావేశమయ్యే ప్రాథమిక హక్కులను కాలరాయడానికి ప్రభుత్వానికి గానీ, ఖాకీ బలగాలకు గానీ ఎలాంటి హక్కు లేదని హెచ్చరించారు. ప్రజా ఉద్యమాలు ఏ రూపంలో వస్తాయో ఎవరూ ఊహించలేరని, ఇది నివురుగప్పిన నిప్పు లాంటిదని, దీన్ని బలవంతంగా అణచివేయాలని చూస్తే ఒక చోట జరిగే ఉద్యమం వంద చోట్ల దావానలంలా ఎగిసిపడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం పోలీసుల వెనుక దాక్కుని ఎన్ని కుట్రలు పన్నినా, ఆదివాసి ల ఆవేదన నుండి పుట్టిన ఈ ప్రజా విప్లవాన్ని ఆపలేకపోయారని కొనియాడారు. ప్రజలు శాంతిని కోరుకుంటుంటే, ప్రభుత్వాలే పోలీసులను ఉసిగొల్పి అకారణంగా నిర్బంధిస్తూ అశాంతిని రేకెత్తిస్తున్నాయని ఆరోపించారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాలలోని ఆదివాసీల స్వయంపాలనకు రక్షణ కవచంగా నిలుస్తుంటే, చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే పాలకుల చేతిలో కీలుబొమ్మలుగా మారి ఆదివాసీలను వేధించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక అడ్డంకులు సృష్టించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అశాంతియుత ఉగ్ర ఉద్యమాలకు ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం



చేశారు. పాలకుల నిర్బంధ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతమని, పోలీసుల జులుంకు భయపడే ప్రసక్తే లేదని, ఆదివాసీల ఉనికిని, 1/70 చట్టం వంటి హక్కు లను కాపాడుకోవ డానికి రాజ్యాంగబద్ధంగా మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు.




## భీమేశ్వరాలయంలో 23న వరుణజపం

(ప్రజా సీమ) :)

ఈ ఏడాది సకాలములో వర్షములు పడనందున వర్షాల కోసం సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరా లయంలో ఈనెల 23వ తేదీ గురువారం ఉదయం 6.30 గంటల నుంచి నుండి దేవస్థానము అర్చకులు మరియు వేద పండితులచే "వరుణ జపము", "సహస్ర ఘట్టాభిషేకము", "ఋష్యశృంగ పూజ", "రుద్రహోమము" నిర్వహించనున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారిబళ్ళ నీలకంఠం, ఆలయ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ లు అన్నారు. సోమవారం వారు ఒక ప్రకటనలో తెలుపుతూ వర్షాకాలం అయినప్పటికీ అనుకోని వర్షాలు పడనందున ఆలయంలో వరుణ జపంతో పాటు ఇతర పూజలను ఘనంగా చేపట్టనున్నట్టు చెప్పారు. అలాగే ఈనెల 21వ తేదీ మంగళవారం "దుర్గాష్టమి" సందర్భముగా ఉదయం 8 గంటల నుండి ఆలయంలో శ్రీ మహిషసురమర్ధిని అమ్మవారికి "పాలభిషేకము", "నిరాజన మంత్ర పుష్పములు" అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాలు జరగనున్నట్టు వారు తెలిపారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహము పొందాలని వారు తెలిపారు.

## అస్సాగో ఇతనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం

**పత్రికల వారికి. 4000 5000 చొప్పున డబ్బులు అందజేత**

గోకవరం, జూలై 20, (ప్రజా సీమ) :

వెలుగులోకి వచ్చిన అస్సాగో ఇతనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డుకునే దిశగా ప్రజా సేకరణ జరిగింది. ఇదంతా ఒక బూటకంగా మారింది అని. అలాగే ఇలాంటివి పత్రికలో రాకుండా ఉండాలి అని మీడియా వాళ్ళకి. ఎంచుకుని డబ్బులు ఇచ్చారు అని. సమాచారం అందింది. దీనికి సంబంధించి అధికారులు స్పందించి తక్షణమే విచారణ చేపట్టా లని ప్రజలు అందరూ ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు.ఉద్యమ కారులను బంధించి. ప్రజా సేకరణ ఒక బూటకంగా అస్సాగో ఇతనాల్ ఫ్యాక్టరీ చేసింది. ఇదంతా ప్రభుత్వం దృష్టికి అలాగే నేషనల్ పొల్యూషన్ బోర్డు కి కంప్లైంట్ ఇవ్వాలి అనియిష్ట్రఅలాగే అస్సాగో ఇతనాల్ ఫ్యాక్టరీ నుంచి వెలువడే దుర్వాసన వంటివి రావడం చాలా ఇబ్బంది గా ఉంది అని చుట్టు పక్కల గ్రామాల . ప్రజలు ఆందోళన చెందు తున్నారు. అలాగే నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ కి కూడా ఆశ్రయిస్తున్నాం అని. ఇది ఇక్కడితో వదలశీ అని. ప్రజలు. అన్నారు. అలాగే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికీ తీసుకుని వెళ్లి. పొల్యూషన్ బోర్డు కి కంప్లైంట్ ఇవ్వాలీ అని. అలాగే. ప్రాణాలు పోయిన పర్వాలేదు అని ప్రజలు ను చిన్న చూపు చూస్తున్నారని. కంపెనీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదంతా కప్పి పుచ్చడానికి మీడియా నీ కూడా డబ్బుతో కొని. మా లాంటి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. రాజకీయ నాయకులు. ప్రజా ప్రతినిధులు. దీనికి సంబం ధించి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు అందరూ ఆందోళన చేస్తున్నారు.




# సంక్షేమం, అభివృద్ధే కూటమి లక్ష్యం

కాకినాడ జిల్లా, జూలై 20, (ప్రజా సీమ) :

అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ అన్నారు. సోమవారం సామర్లకోట మండలం వికె రాయపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ముఖ్య అతిథి రంగనాగ్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ, శంకుస్థాపన పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు ఉపయోగించు కోవాల న్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నందున ఆ సమయంలో కూటమి ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రూరల్ మండల అధ్యక్షులు ముసిరెడ్డి శ్రీరాములు, మాజీ సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు కుర్ర రాజు, గొల్లపల్లి తమ్మారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

# ప్రజాగొంతుకపై అంకుశం !

దేశంలో ఆందోళనలను పట్టించుకునేందుకు పాలకులకు తీరిక లేకుండా పోయింది. కేంద్రంలోని ప్రభుత్వమైనా, రాష్ట్రాల్లోని వివిధ పార్టీల నేతృత్వంలో ఉన్న ప్రభుత్వాలకైనా ఇది కనపడడం లేదు. అన్నా హజారే లాంటి వారు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకునే స్థితిలతో పాలకులు లేరు. రాజకీయ అవినీతిపై ఆయన యుద్ధం చేస్తున్నా, ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. తాజాగా సామాజిక కార్యకర్త, విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఇరవైరోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర ఆమరణ దీక్షలో ఉన్నారు. ఆయన ఎందుకు దీక్ష చేస్తున్నారు..ఎందుకు నిరసనలకు దిగారన్న కనీస ఆలోచన కూడా చేసే పరిస్థితిలో కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం లేదు. ఎన్‌డిఎకు మద్దతు ఇస్తున్న పార్టీలు కూడా కిమ్మనడం లేదు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యంలో పనికిరాదు. మొత్తంగా పోటీ పరీక్షల విశ్వసనీయత దెబ్బతినివున్న పరిస్థితుల్లో ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్న సంస్కరణలపై మాట్లాడటా నికీ, తగిన చర్యలు చేపట్టడానికీ ప్రభుత్వానికి అభ్యంతరం ఉండనక్కరలేదు. ప్రజల పక్షాన నిరశనలు, ఉద్యమాలు చేయడం వాంగ్‌చుక్‌కు కొత్తకాదు. రేపోమాపో ఆయన దీక్ష విరమించినా ఎవరూ దానిని వైఫల్యంగా భావించరు. కానీ, నెలన్నరనుంచి సాగుతున్న ఈ ఉద్యమాన్ని బేఖాతరు చేయడం ప్రభుత్వానికి అప్రదిష్ఠతెస్తుంది, మానవత్వం, జవాబుదారీతనం కొరవడ్డాయన్న అభిప్రాయానికి తావిస్తుంది. శాంతియు తంగా సాగుతున్న నిరసనను అలాగే ముగిసేట్టు చూడాల్సిన బాధ్యత ఇరుపక్షాలపైనా ఉంది. కొందరు నిస్వార్థ పరులు దేశం కోసం ఏదో చేయాలన్న తపనలో ఉంటారు. వారు తమ ఆకాంక్షను నిరసలన ద్వారా తెలియచేస్తారు. వాటిని గుర్తించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అలా జరగడం లేదు. తాజాగా సోనమ్ వాంగ్ చుక్ దీక్ష ఈ కోవలోకే వస్తుంది. నీట్ తప్పిదాలకు బాధ్యత వహిస్తూ కేంద్రవిద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో వాంగ్‌చరక్ దీక్షకు దిగారు. నిజానికి సోనమ్ ను పిలిచి మాట్లాడవచ్చు. లూఏదా ఆయన దీక్షను విరమించేలా, ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించ వచ్చు. కానీ ప్రభుత్వం అలా చేయకుండా యాన దీక్ష భగ్నానికి యత్నించింది. అంటే దీక్షలను కూడా తట్టుకునే స్థితిలో పాలకులు లేరని గుర్తించాలి. 1984లో లద్దాఖ్ వాసులకు ఎస్టీ హోదా ఇవ్వాలంటూ వాంగ్‌చుక్ తండ్రి వాంగ్యాల్ ఇలాగే దీక్షకు దిగితే నాటి ప్రధాని ఇందిరాగాంధీ స్వయంగా లెహ్ వెళ్ళి, డిమాండ్లు నెరవేరుస్తానని హామీ ఇచ్చి దీక్ష విరమింపచేసిన విషయం మరచిపోరాదు. 2011లో సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారే దీక్ష సందర్భంలోనూ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మానవతా దృక్పథంతో వ్యవహరించారు. అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ చర్చించడం ద్వారా పెద్దమనసు చాటుకున్నారు. వాంగ్‌చుక్ ఈ దీక్షకు దిగడానికి బీజేపీమీద ఆయనకు ఉన్న పాతకక్షలే కారణమంటూ కొన్ని హిందీ చానెళ్ళలోనూ, సోషల్ మీడియాలోనూ బురదజల్లే పని జోరుగా సాగడం దారుణం కాక మరోటి కాదు. ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించిందని, పదికేజీలకు పైగా బరువు తగ్గారని, దీక్షసాగితే కీలక అవయవాల పై దుష్ప్రభావాలు తప్పవని వైద్యబృందం హెచ్చరించడంతో పోలీసులు ఆయనను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఈ పనిచేసే ముందు వాంగ్‌చుక్‌తో మాట్లాడివుంటే పాలక పార్టీ పెద్దల గౌరవం తగ్గేది ఏమీ లేదు.. ఆయన ప్రాణానికి ప్రమాదం ఉన్నది కనుక, దీక్ష విరమింపచేయా లంటూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేస్తూ, ప్రతీ పౌరుడి ప్రాణమూ విలువైనదేనని, వాంగ్‌చుక్‌కు ప్రభుత్వ వైద్యులతో నిరంతర పరీక్షలు నిర్వహిస్తూ, వైద్యపరమైన చర్యలన్నీ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ఆయనతోపాటుగా ఆమరణదీక్షలో ఉన్న ముగ్గురు విద్యార్థినేతల ఆరోగ్యం బాగా దిగజారిందని, తక్షణమే దీక్షవిరమించాల్సిందిగా ఒకరిని వైద్యులు హెచ్చరించినట్టుగా వార్తలు వస్తున్నాయి. వాంగ్‌చుక్ మాత్రం తాను బయటకు బలహీనంగా కనిపిస్తున్నా, లోన గట్టిగానే ఉన్నానని హామీ ఇస్తున్నారు. తనను దీక్ష విరమించుకోవాలని ఒత్తిడి చేయవద్దని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వాంగ్‌చుక్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా, పార్లమెంట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభిం అయినా, ఎన్‌డిఎ పక్షనేతలు ఎవ్వరు కూడా వాంగ్‌చుక్‌ను పలకరించలేదు. ఆయన పక్షాన నిలవడానికి వారికి ధైర్యం లేకుండాపోయింది. దీక్షాస్థలిని సందర్శించి మద్దతు ప్రకటిస్తున్న ప్రముఖులు, నేతలు లేకపోలేదు. కొందరు స్వయంగా వచ్చి సంఘీభావం ప్రకటిస్తే, బీజేపీ ప్రభుత్వ కఠినవైఖరిని పలు వేదికలద్వారా మరికొందరు ప్రశ్నిస్తున్నారు. నీట్ వైఫల్యం మీద స్వయంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ, ధర్మేందప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ, కాస్తంత ఆలస్యంగానైనా వాంగ్‌చుక్ పక్షాన మాట్లాడుతోంది. ఇకపోతే లద్దాఖ్‌కు రాష్ట్రహోదా, ఆరో షెడ్యూల్ రక్షణల కోసం గత ఏడాది వాంగ్‌చుక్ సుదీర్ఘపోరాటం చేసినప్పుడు కూడా ప్రభుత్వం ఏమాత్రం లక్ష్యపెట్టలేదు. పైగా, హింసను ప్రేరేపించారన్న ఆరోపణలతో, ఆయన మీద జాతీయ భద్రతాచట్టాన్ని ప్రయోగించి, జైల్లో పడేశారు. 170 రోజులు జైల్లో ఉన్నాక, సుప్రీంకోర్టులో కేసు చివరివిడత విచారణకు రెండురోజుల ముందు ప్రభుత్వం ఆయనను విడుదలచేసింది. దానితోపాటు, ఆయనను అరెస్టుచేయడానికి ప్రాతిపదికలుగా వాడిన పాకిస్థాన్‌తో సంబంధాలు, అనుమానస్పద విదేశీపర్యటనలు, అక్రమ విరాళాల సేకరణ ఇత్యాది ఆరోపణలను కూడా గాలికి వదిలేసింది. ఓ రకంగా ప్రజల గొంతుకపై పాలకులు అంకుశం దింపుతున్నారు. తాముకోరుకున్నట్లుగా పాలన సాగిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించడం లేదు. ఇందుకు తాజా ఘటనలే నిదర్శనం.

# కూటమి ప్రభుత్వంలో భూకబ్జాలు, ఇసుక మాఫియా మట్టి మాఫియా పేట్రేగి పోతున్నారు





**కూటమి నాయకుల ఆక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది**

**రైల్వే కోడూరు మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు.**

రైల్వే కోడూరు (ప్రజా సీమ )రైల్వే కోడూరు వైసీపీ మాజీ శాసన సభ్యులు వైసీపీ అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైల్వే కోడూరులో కూటమి నాయకుల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి భూకబ్జాలు,ఇసుక ఆక్రమణలు భారీగా పెరిగిపోయాయని, నియోజకవర్గంలోని పుల్లంపేట,పెనగలూరు చిట్వేల్ మండలాల్లో ఇసుక మట్టి అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని , గతంలో కోడూరు నుండి చిట్వేలుకు పోవాలంటే ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని, సమస్యలను దృష్టిలో ఉంచుకొని గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 45 కోట్ల రూపాయలతో కోడూరు చిట్వేల్ డబుల్ రోడ్డు వైండింగ్ తో నూతన రోడ్డు నిర్మించామని దాని యొక్క కెపాసిటీ 20,25 టన్నులు మాత్రమే ఉండగా దానికి భిన్నంగా కూటమి నాయకుల అక్రమాలలో భాగంగా 70,80 టన్నుల బరువుతో అధిక లోడుతో అక్రమంగా ఇతర రాష్ట్రాలకు ఇసుకను తరలిస్తున్నారని విసిగిపోయిన గ్రామాల ప్రజలు నిన్నటి రోజున ఆ గ్రామాల పరిధిలోసుమారు 30 లారీలను అడ్డుకోగా సంఘటన స్థలానికి వచ్చిన అధికారులు, పోలీసులు బాధ్యులపై చర్యలు తీసుకోకుండా గ్రామస్తులకు సర్ధి చెప్పి అక్కడినుండి టిప్పర్లను తీసుకెళ్లారని ఇది మంచి పరిణామం కాదన్నారు , ఇప్పటికైనా సంబంధిత అధికారులు కూటమి నాయకుల మాటలకు తలొగ్గకుండా, కూటమి నాయకుల అక్రమాలకు అడ్డుకట్ట వెయ్యాలన్నారు , లేనియెడల నియోజకవర్గ వ్యాప్తంగా, వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలతో కలిసి, ఆయా ఇసుకక రీచ్ లలో, పర్యటించి భారీ ధర్నా నిర్వహిస్తామని కొరముట్ల శ్రీనివాసులు అన్నారు అనంతరం ఇసుక టిప్పర్లు తిరుపతి వైపు వెళుతున్నాయన్న సమాచారం అందుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన జాతీయ రహదారి పైకి వచ్చి టిప్పర్లను చూపిస్తూ పలు టిప్పర్లను నాయకులు కార్యకర్తలతో కలిసి అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు,మాజీ సర్పంచ్ రామకృష్ణ,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రెటరీ, గని (రాజా ) పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్,సీనియర్ నాయకులు ఓబుల్ రెడ్డి, పర్వతం విజయ్ కుమార్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు గుణిశెట్టి రమేష్,ఎంపీటీసీలు జనార్దన్ రాజు, బండారు మల్లికార్జున, రౌఫ్, ఏడిక మహేష్,మైనారిటీ నాయకులు ముజీబ్, ఎక్స్ ఎంపీటీసీ బత్తిన ఆనందయ్య యాదవ్,కరిముల్లా,డీవీ రమణ, సిద్దయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, తాడి రాజా, మనోహర యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు అకేపాటి అమర్ నాథ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన

**రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు, గుంతకల్లు రైల్వే డి ఆర్యు సీసీ మెంబెర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి**

**రైల్వే కోడూరు (ప్రజాసీమ)**

రాజంపేట శాసన సభ్యులు అకేపాటి అమర్నాథ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన వెంట జిల్లా బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి దీపక్ రెడ్డి, ప్రతాప్ యాదవ్, కోడూరు నాగభూషణం తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.సర్ -2026 పై ప్రధాన ర్చ ఈ భేటీలో ప్రధానంగా ఇంటెన్సివ్ రెవిజన్ (సర్ ) - 2026 కు సంబంధించిన అంశాలపై చర్చించారు. రాబోయే సర్ -2026 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, బూత్ స్థాయి కమిటీల బలోపేతం, ఓటరు జాబితాలో కొత్త పేర్ల నమోదు, తప్పులు సరిదిద్దడం తదితర అంశాలపై నాయకులు చర్చించారు.ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పనిచేసి ఓటర్లకు అవగాహన కల్పించాలని, 100% నమోదు లక్ష్యంగా పనిచేయాలని జిల్లా అధ్యక్షులు అకేపాటి అమర్ నాథ్ రెడ్డి సూచించారు.



# ఉనికి కోసం ఉత్తుత్తి ఆరోపణలా?

**చమర్తిపై ఆరోపణలకు ఆధారాలు చూపితే దేనికైనా సిద్ధం,,**

**అసత్య ఆరోపణలతో వైసిపి నాయకులు దిగజారుడు రాజకీయాలు,,,**

**ప్రజల సొమ్ము తినే అలవాటు వైసిపికే ఉంది,,**

**వైసిపి అవినీతిపై మేము ఆధారాలు చూపుతాం**

**బహిరంగ చర్చకు సిద్ధమా**

**టిడిపి నాయకులు సవాల్**

**రాజంపేట,(ప్రజా సీమ)**

ఉనికి కోసం ఉత్తుత్తి ఆరోపణలు చేస్తూ తమ పబ్బం గడుపుకోవాలంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు అంటే ఎంతో మందికి విద్యనందిస్తున్న విద్యావేత్త అని, మరి వైసీపీ ఎమ్మెల్యే ఇన్చార్జులు గా ఉన్నవారు ప్రభుత్వ భూములను మేత మేశారని ఇప్పటికే ఆధారాలు బయట పెట్టామని, అందుకు తగు చర్యలు తీసుకుంటూ ఉండడంతో టిడిపి ఇన్చార్జి చమర్తిపై అసత్య ఆరోపణలు చేస్తూ వైసిపి నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని టిడిపి నాయకులు విమర్శించారు. సోమవారం వారు విలేకరు సమావేశంలో మాట్లాడుతూ
విద్యాసంస్థల్లోనూ, రాజకీయంలోనూ అవినీతి లేని నిజమైన మా రాజు జగన్మోహన్ రాజు అని,
ప్రస్తుతం జగన్మోహన్ రాజు పై కొందరు చేస్తున్న మరో పనులు కేవలం వారి ఉనికి కోసమే అని, దమ్ము ధైర్యం ఉంటే ఆరోపణలకు ఆధారాలు చూపాలనీ,రాజంపేటలో జరిగే అవినీతి భూకబ్జాలలో వైసీపీ నాయకుల పాత్ర ప్రజలందరికీ తెలుసనీ, ఆధారాలతో సహా నిరూపించాం భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.మరి మీ ఆరోపణలు నిరూపించే ధైర్యం మీకుందా అని వారు ప్రశ్నించారు.అవినీతి, అబద్దాల యూనివర్సిటీ కి వైసీపీలో మీరు కేవలం గుమస్తాలే అని,వారు చెప్పారు మీరు చెప్పారు కాదు దమ్ము ధైర్యం ఉంటే ఆధారాలతో రండి బహిరంగంగా చర్చిద్దాం అని,కులాల ను అడ్డం పెట్టుకొని అసత్య ఆరోపణలు చేయడం వైసిపి నాయకులకి అలవాటేనని,రాజకీయ నిరుద్యోగులు ఎవరో మీరు పెట్టే ప్రెస్ మీట్ లోనే అర్ధమవుతుందనీ,
జగన్ రాజు ఆక్రమించుకున్న భూములలో ఉండి రాజకీయం చేయడం లేదనీ,
ఒక్కొక్కటిగా అవినీతి బట్టబయలు అవుతుండడంతో రాజకీయ నిరుద్యోగులను కులాల వారీగా అసత్య ఆరోపణలు చేసేందుకు ఉపయోగించుకుంటే అదే రీతిన జవాబు చెబుతాం అని,
చమర్తి జగన్మోహన్ రాజు పార్లమెంట్ అధ్యక్షుడిగా ప్రతిపక్షం ఉన్నప్పుడే పనిచేసి నేడు అసెంబ్లీ ఇన్చార్జ్ గా పని చేస్తున్నారనీ,
మీ లాగ వేరొకరికి తొత్తుగా పని చేస్తూ పదవులు తెచ్చుకోలేదనీ,
రాజులను పార్లమెంటులకు అసెంబ్లీలకు ఇన్చార్జిలుగా చేసిన ఘనత టిడిపిది అని, వైసీపీ లాగా అవసరానికి వాడుకుని వదిలేసే రకాలు కాదని, ఎవరైనా ఆరోపణలు చేస్తే ఆధారాలు చెబితే దేనికైనా సిద్ధమని,అలా కాకుండా కేవలం ఆరోపణలు చేస్తే మాత్రం అంతకంటే నీచ ఆరోపణలు చేసేందుకు వెనుకడం అని, అవినీతి అభివృద్ధిపై ప్రశ్నిస్తే కులాల ప్రస్తావన తెస్తున్నారు అంటే మీ అవినీతిని ఎండగడుతున్న టిడిపి ఇన్చార్జిని ఎదుర్కోలేక మీకు అలవాటైనా కుట్ర రాజకీయాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు.రాజులకు గౌరవం ఇస్తుంది టిడిపి పార్టీ,, రాజంపేటలో అదే రాజు ఆధ్వర్యంలో అవినీతిపరుల భరతం పడుతున్నాం అని,మరి విమర్శలు ఆరోపణలు చేసేవారు వారి ఆరోపణలో నిజం ఎంత ఉందో నిరూపించే ధైర్యం కూడా చేయాలని, రాజంపేట నియోజకవర్గం ల ఎవరిని అడిగినా అవినీతి నాయకులు ఎవరో, మంచి చేసే నాయకులు ఎవరో చెప్తారని, రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు కూడా భవిష్యత్తులో అలాంటి సమాధానం చెబుతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు వేణుగోపాల్, రాజంపేట అసెంబ్లీ నాయకులు పాండురాజు, చుక్క యానాది నాయకులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# మదనపల్లె గ్రంథాలయానికి 18 భాగవతం పుస్తకాలు వితరణ

- డాక్టర్ జి.సౌజన్యకి కృతజ్ఞతలు తెలిపిన గ్రంథాలయ అధికారిణి

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలోని గొల్లపల్లి రింగ్ రోడ్డు నందు గల ప్రధానశాఖ గ్రంథాలయానికి ప్రొద్దుటూరు ఇస్కాన్ నుండి పాదయాత్రగా మదనపల్లికి విచ్చేసిన భక్త బృందం డాక్టర్ జి.సౌజన్య సహకారంతో 18 భాగవతం పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా భక్త బృందం మాట్లాడుతూ పురాణాలు,ఇతిహాసాలు హైందవ ధర్మానికి ప్రతీకలు అన్నారు.గ్రంథాలయానికి వందలాది మంది పాఠకులు విచ్చేసి విజ్ఞానాన్ని పొందుతుంటారని,వారికి ఇతిహాసాలు,పురాణాలపై అవగాహన పెంపొందించడానికి ఈ భాగవతం పుస్తకాలు ఎంతో దోహదపడతాయన్నారు.కావున ప్రతి ఒక్కరూ హైందవ,సనాతన ధర్మాల గురించి తెలుసుకోవాలన్నారు.భాగవతం పుస్తకాలు అందించినందుకు ఇస్కాన్ ప్రొద్దుటూరు భక్త బృందానికి మరియు డాక్టర్ జి.సౌజన్యకి గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి ధన్యవాదములు తెలియజేస్తూ ఈ పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచి పాఠకులకు వాటి ఆవశ్యకతను తెలియజేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నవలా రచయిత డాక్టర్ టిఎస్ఏ కృష్ణమూర్తి,డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు మరియు పాఠకులు పాల్గొన్నారు.




# ఎన్యుమరేషన్ ఫారం గడువు పెంపు

## మండల తహసిల్దార్, విజయకుమార్

సిద్ధవటం( ప్రజా సీమ)

మండల కేంద్రమైన సిద్ధవటం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఎన్యుమరేషన్ ఫారం గడువు పెంపుపై బిఎల్ఓలతో మండల తహశీల్దార్ విజయకుమార్ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 వ తేదీ నుండి ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం మరో 10 రోజులు గడువు పెంచామని బి ఎల్ వో లు ఓటర్లను గుర్తించుట కొరకై ఇంటింటికి తిరిగి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించాలని బిఎల్ఓ లకు సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత పాల్గొన్నారు



# పాత పెన్షన్ విధానం అమలుపై పోలీసుల హర్షాతిరేకాలు

- జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లికి కృతజ్ఞతలు

మదనపల్లె (ప్రజా సీమ) :

2003 నోటిఫికేషన్ ద్వారా విధుల్లో చేరిన పోలీసు సిబ్బందికి పాత పెన్షన్ విధానాన్ని (ఒపీఏస్) వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసు కున్న చారిత్రాత్మక నిర్ణయం పట్ల అన్నమయ్య జిల్లా పోలీసు శాఖలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.సోమ వారం మదనపల్లెలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో 2004 బ్యాచ్‌కు చెందిన సివిల్,ఏఆర్ కానిస్టేబుళు ,,వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) రాఘవరెడ్డి లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని మర్యాదపూర్వకంగా కలిశారు.పాత పెన్షన్ విధానం అమలులోకి వచ్చిన సందర్భంగా ఎస్పీకి పూల మొక్కలు అందించి తమ ఆనందాన్ని పంచుకున్నారు.కేంద్ర ప్రభుత్వ మెమో-57ను అనుసరించి,రాష్ట్ర ప్రభుత్వం ఓపీఎస్ ను అమలు చేయడం ద్వారా తమ 21 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు ఆనందకరమైన ముగింపు లభించిందని ఈ సందర్భంగా సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.ఏళ్ల తరబడిగా ఎదురు చూస్తున్న తమ కల నెరవేరిందని,పాత పెన్షన్ మంజూరుతో తమ కుటుంబాలకు భరోసా లభించిందని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రిని,ఏఏఓ శ్రీనివాసులును ఇతర పోలీసు అధికారులను సైతం 2004 బ్యాచ్ అధికారులు,సిబ్బంది కలిసి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.



# ఆదిత్యలో ఘనంగా ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం

- మూడు రోజులపాటు జరగనున్న కార్యక్రమం

మదనపల్లె (ప్రజా సీమ)

: పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం, ఎడ్యునెట్ ఫౌండేషన్ సహకారంతో సోమవారం మూడు రోజుల ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది.20 నుండి 22 జూలై 2026 వరకు జరగనున్న ఈ కార్యక్రమంలో వర్ధమాన సాంకేతికతలలో పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించడం,ప్రాక్టికల్ శిక్షణ,ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ల ద్వారా వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షులు ఎం.నాగమల్లా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు .కార్యదర్శి అండ్ కరస్పాండెంట్ అయిన ఆర్.రామ మోహన్ రెడ్డి,డైరెక్టర్ డా.ఎస్.రామలింగ రెడ్డి,ప్రిన్సిపాల్ డా.రాయుడు పెయ్యల పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలను సంపాదించుకోవాల్సిన ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు .ఈ కార్యక్రమానికి ఎడ్యునెట్ ఫౌండేషన్ సీనియర్ ట్రైనింగ్ మేనేజర్ అశ్విని కుమార్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.తన ప్రసంగంలో,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,క్లౌడ్ కంప్యూటింగ్,డేటా అనలిటిక్స్ మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో వృత్తి జీవితానికి విద్యార్థులను సిద్ధం చేయడంలో ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ప్లాట్‌ఫామ్ యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఐబీఎమ్ సర్టిఫికేషన్‌లు మరియు ప్రాక్టికల్ ప్రాజెక్ట్ అనుభవం విద్యార్థుల వృత్తి అవకాశాలను ఎలా మెరుగుపరుస్తాయో కూడా ఆయన వివరించారు.సభకు స్వాగతం పలుకుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగాధిపతి మరియు ప్రొఫెసర్ అయిన డాక్టర్ ఆర్.మహమ్మద్ షఫీ,విద్యాభ్యాసానికి మరియు పరిశ్రమ అంచనాలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.ఈ మూడు రోజుల శిక్షణ,ఐబీఎమ్ సాంకేతికతలు,క్లౌడ్ ఆధారిత సాధనాలు మరియు ఏఐ అప్లికేషన్‌లపై ఆచరణాత్మక అనుభవాన్ని అందించి,విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా తీర్చిదిద్దుతుందని ఆయన పాల్గొన్నవారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్,కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ,ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాల చివరి సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డీన్‌లు, విభాగాధిపతులు ,అధ్యాపక సభ్యులు మరియు విద్యార్థులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై,పరిశ్రమ-ఆధారిత అభ్యాసాన్ని ప్రోత్సహించడంలో ఎడ్యునెట్ ఫౌండేషన్ మరియు ఐబిఎం స్కిల్స్‌బిల్డ్ చేపట్టిన ఈ ఉమ్మడి కార్యక్రమాన్ని అభినందించారుఈ శిక్షణా కార్యక్రమం విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానం,సాంకేతిక నైపుణ్యాలు మరియు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్‌లను అందించి, తద్వారా వారి ఉపాధి అవకాశాలను బలోపేతం చేసి,వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగంలో విజయవంతమైన వృత్తి జీవితానికి వారిని సిద్ధం చేస్తుందని వారు వెల్లడించారు.



# పుల్లంపేటకు గర్వకారణం

## షైనింగ్ స్టార్స్--2026 అవార్డుతో మెరిసిన ప్రత్యూష విద్యార్థినులు

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పుల్లంపేట మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన శ్రీ ప్రత్యూష హైస్కూల్ విద్యార్థినులు బి. అబిదా మరియు ఎస్. సుహానా ప్రతిష్టాత్మక షైనింగ్ స్టార్స్ అవార్డు -- 2026 కు ఎంపికై ఘన సత్కారం అందుకున్నారు. సోమవారం తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చేతుల మీదుగా విద్యార్థినులకు ప్రశంసాపత్రం, మెడల్‌తో పాటు రూ.20,000 నగదు బహుమతి చెక్కు అందజేశారు.ఒకే పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థినులు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం పట్ల శ్రీ ప్రత్యూష హైస్కూల్ కరస్పాండెంట్ కాసల భాను ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఇది పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు.అవార్డు గ్రహీతలను పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, హెడ్‌మాస్టర్ సుబ్బ నరసింహులు, ఉపాధ్యాయులు వాసుదేవరాజు, సరళమ్మ, రహిమాన్, సురేష్, కృష్ణ, ప్రసన్న అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జిలు రవీంద్రబాబు, రాధతో పాటు ఉపాధ్యాయులు మహబూబ్బి, నాగలక్ష్మి, పవిత్ర, రజిని, శ్రావణి, శ్రీలత, రెడ్డమ్మ, నీలవేణి తదితరులు పాల్గొని విద్యార్థినులను అభినందించారు. మండలానికి ఈ అవార్డు గౌరవం తీసుకురావడం పట్ల స్థానికులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.



# ఏపీలోని 14 మత్స్యకార ఉపకులాలు ఐక్యతను చాటాలి





- భీష్మ ఏకాదశిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలి
- బెస్త సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుదిటి అర్జున్

మదనపల్లె (ప్రజా సీమ) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంప్రదాయ బెస్త మత్స్యకారుల ఉపకులాల సంక్షేమ సంఘం,బెస్త సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మదనపల్లె పట్టణం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది.బెస్త సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మడితం రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గువ్వల గంగాధర్,రాష్ట్ర అధ్యక్షులు నడికుదిటి అర్జున్,బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్,ఆప్కాబ్ చైర్మన్ యాదగిరి రాంప్రసాద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు ,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతాల్లో మత్స్యకారులకు ఇస్తున్న మత్స్యకార భరోసాను,మైదాన ప్రాంత బెస్తలకు బెస్తనేస్తం పథకంగా అమలు చేయాలన్నారు.వ్యాసపూర్ణిమ,భీష్మ ఏకాదశి పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించాలని,మత్స్య కార సొసైటీలలో జీవో నెం.98ని కఠినంగా అమలు చేసి,అన్య కులస్తులతో నిండిన మత్స్య సహకార సంఘాలను రద్దు చేయడంతోపాటు సాంప్రదాయ మత్స్యకారులను నిబంధనలు లేకుండా నేరుగా సహకార సంఘాలలో సభ్యులుగా చేర్చుకోవాలని డిమాండ్ చేశారు.సాంప్రదాయ మత్స్యకారులను మాత్రమే,మత్స్య సహకార సంఘాలకు అధ్యక్షులుగా ఎన్నుకొవాలని,రాయలసీమ ప్రాంతంలో మత్స్య కార లైసెన్స్ లు మంజూరు చేయాలని కోరారు.మత్స్య సహకార సంఘం సభ్యులు,మత్స్యకార లైసెన్సులు పొందిన సాంప్రదాయ మత్స్య కారులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని ,ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని కోరారు.అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మడితం రమణ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఒక గంగ పుత్ర భవన్,ఆశ్రమ పాఠశాల నిర్మించాలని,ఇప్పటికే ఉన్న ప్రాంతాలలో మరింత అభివృద్ధి చేయాలని,మత్స్యకారుల సంస్కృతిని కాపాడాలని కోరారు.చట్టసభలలో స్థానంలేని బెస్తలకు రాయలసీమలో ఒక ఎమ్మెల్సీ స్థానం కేటాయించడంతోపాటు స్థానిక సంస్థలు,పార్టీ పదవులలో జనాభా ప్రాతిపధికన ప్రాధాన్యత కలిగించాలని విజ్ఞప్తి చేశారు.బెస్తల పిల్లలకు ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్ వసతి,కల్పించాలని కోరారు.బెస్తమహిళల ఆర్థిక ప్రగతికి మత్స్య ప్రాసెసింగ్ యూనిట్లు,ఫిష్ మాల్టులు,ఏర్పాటు చేయాలన్నారు.కరువు ప్రాంతమైన రాయలసీమలో గల ప్రాజెక్టులు,పెద్ద చెరువులలో చేపలు పట్టడానికి బోట్లు,వలలు ఉచితంగా ఇవ్వాలన్నారు.అనంతరం ముఖ్య అతిథులు స్పందిస్తూ బెస్త మత్స్యకారుల న్యాయమైన టుమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని అమలు చేసేవిధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.మదనపల్లెలో వేదవ్యాస కూడలి ఏర్పాటు చేయాలని,బెస్త భవనాన్ని నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంతో పాటు రాయలసీమ అన్నమయ్య జిల్లా నుంచి పెద్దఎత్తున బెస్త మత్స్యకారులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు మంత్రి లోకేష్ శ్రీకారం









**- అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రశంసలు**

**- విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాది**

**- ఎమ్మెల్యే షాజహాన్ బాషా,కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె పట్టణం ఎన్.జె.ఆర్ కళ్యాణ మండపంలో సోమవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న 'షైనింగ్ స్టార్స్-2026' మరియు 'మై స్కూల్-మై ప్రైడ్' కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి,జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.సి.జనార్దన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా, ప్రజాప్రతి ధులు,అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో పోటీతత్వాన్ని పెంపొందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.జిల్లాను విద్యా ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్,ప్రజాప్రతినిధులు ,అధికారులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందించారు.రాయలసీమలో జిల్లా ప్రథమస్థానంలో,రాష్ట్ర స్థాయిలో తొమ్మిదో స్థానంలో నిలవడం గర్వకారణమని కొనియాడారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుల ఆధ్వర్యంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఏమాత్రం తీసిపోరని,వారి ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేం దుకు "షైనింగ్ స్టార్స్" వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ ఏడాది జిల్లాలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన 157 మంది ,ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన 31 మంది కలిపి మొత్తం 188 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున మొత్తం రూ.37.60 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు.విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని సారించాలని సూచించారు.కలెక్టర్,డాక్టర్,ఇంజనీర్,ఐఏఎస్,ఐపీఎస్ వంటి ఉన్నత రంగాల్లో రాణించి రాష్ట్రానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉద్యోగంలో చేరిన తర్వాత ప్రజాసేవకు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులే అన్నమయ్య జిల్లా భవిష్యత్తుకు బ్రాండ్ అంబాసిడర్లని పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లాలో విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.తక్కువ వర్ష పాతం,పరిమిత పారి శ్రామిక అవకాశాలు ఉన్నప్పటికీ విద్యార్థులు అత్యు త్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు.ప్రతి మండలం నుంచి ఎంపికైన ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేస్తున్నామని తెలిపారు.జిల్లాలో పాఠశాల విద్యా శాఖకు చెందిన 157 మంది,ఇంటర్మీడియట్ విద్యాశాఖకు చెందిన 31 మంది కలిపి మొత్తం 188 మంది విద్యార్థులకు రూ.37.60 లక్షల నగదు ప్రోత్సాహకం అందజేయడం సంతోషకరమన్నారు."మై స్కూల్--మై ప్రైడ్" కార్యక్రమం ద్వారా ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఒక గెజిటెడ్ అధికారికి అనుసంధానం చేసి,వారానికి రెండుసార్లు పాఠశాలలను సందర్శిస్తూ పదో తరగతి విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం వల్ల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం గత ఏడాది తో పోలిస్తే 10 శాతం పెరిగిందన్నారు.ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అన్నమయ్య జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని,గత విద్యా సంవత్సరంలో జిల్లాలో తల్లుల ఖాతాల్లో రూ.218 కోట్లకుపైగా జమ చేశామని తెలిపారు.మదనపల్లె ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తని,విద్యతోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని,"తల్లికి వందనం" పథకం ద్వారా వేలాది మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు.మదనపల్లె నియోజకవర్గంలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు ఇంటిస్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఇప్పటికే సిఫారసు చేసినట్లు తెలిపారు. మదనపల్లెకు విద్యా,సాంస్కృతిక, చారిత్రక ప్రాధాన్యం ఉందని,ఆ గొప్ప వారసత్వాన్ని నిలబెట్టేలా విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లాలోని పాఠశాల విద్యా శాఖకు చెందిన మొత్తం 188 మంది విద్యార్థులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి,జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.20 వేల నగదు ప్రోత్సాహకం,పతకం,ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం,సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ అనురాధ,ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి రవి,కళాశాలలు ,పాఠశాలల ,ప్రధానోపాధ్యాయులు,అధ్యాపకులు,ఉపాధ్యాయులు ,మండల విద్యాశాఖ అధికారులు,విద్యార్థులు,తల్లిదండ్రులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన టిడిపి నేత జయరాం యాదవ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

జిల్లాలో పదవ తరగతి,ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు మదనపల్లి పట్టణంలోని ఎన్.జె.ఆర్ కళ్యాణమండపం నందు సోమవారం షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా విచ్చేశారు.ఇందులో భాగంగా మదనపల్లి మండలం,ఇసుకనూతుపల్లెకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జయరాం యాదవ్ మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించారు.మంత్రి ఆయనను ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా జయరాం యాదవ్ మాట్లాడుతూ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎంతో సమర్థవంతంగా పనిచేస్తూ అన్నమయ్య జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.అన్నమయ్య జిల్లాను అన్ని రంగాల్లో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు మంత్రి విశేష కృషి చేస్తున్నారన్నారు.మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు మంత్రి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు.వీరిద్దరి కలయికలో మదనపల్లి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## దస్తావేజు లేఖరుల నూతన కార్యవర్గం ఎన్నిక

**రాజంపేట (ప్రజాసీమ)**

రాజంపేట పట్టణ దస్తావేజు లేఖరుల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా నక్క సాయి ప్రసాద్, యతిరాజు సుబ్రహ్మణ్యం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రెసిడెంట్ గా కత్తి సుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ గా నక్క భార్గవ్ మనోహర్, ట్రెజరర్లుగా మలిశెట్టి కోటేశ్వర గౌడ్, కోటపాటి సురేంద్రబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సభ్యులుగా కొమ్మూరు సుబ్బ నరసయ్య, నామా నరసింహులు, రెడ్డిచర్ల శ్రీధర్ బాబు, వెలిగండ్ల వినీత్ కుమార్, వక్కల రామసుబ్బయ్య, మన్నూరు హరికుమార్, రెడ్డిచర్ల మధుమోహన్, చింతల హరీష్ కుమార్, గుగ్గిళ్ళ రెడ్డయ్యలు ఎన్నిక కాబడ్డారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రాజంపేట దస్తావేజు లేఖరుల సమస్యలపై, దస్తావేజులు లేఖర్ల సమస్యలపై వారు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.



## జి.ఓ. 396 రద్దు చేయాలని తహశీల్దార్‌కు దస్తావేజు లేఖర్ల వినతి

**జూలై 20 నుంచి 31 వరకు పెన్‌డౌన్ సమ్మెకు నోటీసు**

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎంఎస్ నెం.396ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ పుల్లంపేట సబ్ రిజిస్ట్రార్ పరిధికి చెందిన దస్తావేజు లేఖర్లు సోమవారం పుల్లంపేట తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.


వినతిపత్రంలో, ప్రభుత్వం తీసుకొచ్చిన జి.ఓ.396 కారణంగా వంశపారంపర్యంగా దస్తావేజు రచనా వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న లేఖర్ల ఉపాధికి తీవ్ర ముప్పు ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ జీవో అమలుతో దస్తావేజు లేఖర్లు, వారి కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల జి.ఓ.396ను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తహశీల్దార్‌ను కోరారు. తమ డిమాండ్లకు మద్దతుగా జూలై 20 నుంచి జూలై 31 వరకు పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వినతిపత్రంలో తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని దస్తావేజు లేఖర్లు విజ్ఞప్తి చేశారు.



## ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మకు పితృవియోగం

**- నివాళులర్పించిన ప్రజా ప్రతినిధులు,ఇతర ప్రముఖులు**

**మదనపల్లె (ప్రజా సీమ):**



ప్రముఖ కళాకారుడు,హార్మోనిస్ట్ మదనపల్లె ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ తండ్రి జల్లా వెంకటరమణ సోమవారం ఉదయం కన్నుమూశారు.ఆయన మృతితో కుటుంబ సభ్యులు,స్నేహితులు మరియు కళారంగ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ భావోద్వేగంతో మాట్లాడుతూ మా నాన్న నాకు ఎంతో ధైర్యం.ఆయన నాకు ఆదర్శ ప్రాయ వ్యక్తి.నీతి,నిజాయితీతో జీవించడం మాత్రమే కాకుండా మాకు మంచి విలువలను నేర్పించారని కన్నీటి పర్యంతమయ్యారు.ఆయన చూపిన మార్గంలోనే మేము ముందుకు సమాజసేవ కార్యక్రమాల్లో మరింత చొరవ చూపుతామని ఆమె స్పష్టం చేశారు.జల్లా వెంకటరమణ మృతి కళారంగానికి తీరని లోటని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

# 30 శాతం మధ్యంతర భృతిని (ఐ.ఆర్) వెంటనే ప్రకటించాలి







**- జే.ఎస్.సి సమావేశాన్ని ప్రభుత్వం సత్వరమే నిర్వహించాలి**

**- ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలాజీ డిమాండ్**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21వ తేదీలోపు ఉద్యోగ సంఘాలతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ (జే.ఎస్.సి) సమావేశం నిర్వహిస్తామని మంత్రులు పార్థసారథి మరియుసత్యప్రసాద్ విలేకరుల సమావేశంలో ప్రకటించినప్పటికీ,ఇప్పటి వరకు సమావేశ తేదీపై ఉద్యోగ సంఘాలకు ఎలాంటి అధికారిక సమాచారం అందించకపోవడం విచారకరమని,వెంటనే మంత్రివర్గ ఉప సంఘంతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల ఆర్థిక విషయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్ ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలాజీ పేర్కొన్నారు.సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెలో అధ్యక్షులు నరసింహులు అధ్యక్షతన,జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలాజీ,రాష్ట్ర సహాధ్యక్షులు రామాంజనేయ ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి బి దివాకర్,రాష్ట్ర మీడియా కన్వీనర్ రెడ్డి రాజేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జే.ఎస్.సి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉద్యోగులు,ఉపాధ్యాయుల సమస్యలపై నిర్ణయాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం 30 శాతం మధ్యంతర భృతి (ఐ.ఆర్)ను వెంటనే ప్రకటించి,12వ పీఆర్సీ అమలు ప్రక్రియను ప్రారంభించాలని,పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని,2022 నుండి చెల్లించాల్సిన సరెండర్ లీవ్ బకాయిలను,జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ,రిటైర్మెంట్ ప్రయోజనాలు మరియు ఇతర పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే జే.ఎస్.సి సమావేశాన్ని నిర్వహించి ఉద్యోగులు,ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాలని,లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఇతర ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ప్రకటించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఎస్.బాలాజీ హెచ్చరించారు.రాష్ట్ర సహాధ్యక్షులు రామాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాషకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యతనిచ్చి ప్రాథమిక విద్య పూర్తిగా తెలుగు మాధ్యమంలో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని,ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతోపాటు సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ఫౌండేషన్ స్కూల్స్‌ను తిరిగి బేసిక్ ప్రైమరీ స్కూల్స్‌గా మార్చాలని,అలాగే ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు నిర్వహించే ప్రత్యేక టెట్‌లో అన్ని వర్గాలకు సమానంగా 60 మార్కులను (40 శాతం) ఉత్తీర్ణత మార్కులుగా నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ నూతన జిల్లాలకు అనుగుణంగా లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్ చేస్తున్న తరుణంలో ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుకు ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుటకు నిర్ణయించడంలో విశేషంగా కృషి చేసిన అపస్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ,రాష్ట్ర సహాధ్యక్షులు రామాంజనేయ ప్రసాదులని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు పచ్చర్ల సుధాకర్,జిల్లా కోశాధికారి శివశంకర్, వెంకటరమణ ,సిద్ధారెడ్డి,కళ్యాణ్ చక్రవర్తి,ఆనంద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# కాకినాడలో ఘనంగా 'షైనింగ్ స్టార్స్-2026' కార్యక్రమం

కాకినాడ జిల్లా(ప్రజా సీమ ప్రతినిధి)

**పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించి ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'షైనింగ్ స్టార్స్-2026' కార్యక్రమం కాకినాడలో సోమవారం ఘనంగా జరిగింది.**

జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడం ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా చేయడమే 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, ట్రైనీ కలెక్టర్ ప్రియ, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# ఆర్ ఎస్ కె ను విరమించుకోవాలి

## రాజంపేట దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్

రాజంపేట,ప్రజా సీమ

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న జీవో ఎంఎస్ నెంబర్ 396 ను వెంటనే రద్దు చేసి ఆర్ ఎస్ కె ను విరమించుకోవాలని రాజంపేట దస్తావేజు లేఖరులు పెన్ డౌన్ సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న దస్తావేజు లేఖరులకు సిఐటియు నాయకులు చిట్వేలి రవికుమార్, కొమ్మి నన్నయ్య చౌదరి, ఊటుకూరు మాజీ సర్పంచ్ మన్నేరు లక్ష్మీ నరసయ్య లు మద్దతు తెలుపుతూ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరులు మాట్లాడుతూ దస్తవేజుల తయారీ విధానాన్నీ రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలకు అప్పగిస్తూ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 396 ను అమలు చేసి రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తుందని దీనివల్ల దస్తావేజు రైటర్లు అందరూ తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ ఆర్ ఎస్ కే వల్ల దస్తావేజు లీటర్ల మనుగడకే ముప్పు వాటిల్లుతుందన్నారు. కావున వెంటనే ఈ జీవో ఎంఎస్ నెంబర్ 396 ను రద్దుచేసి ఆర్ఎస్ కే ను విరమించుకోవాలన్నారు. పురాతనము నుంచి ఉన్న ఈ దస్తావేజు లేఖరుల లైసెన్సులను పునరుద్ధరించాలని, దస్తావేజు లేఖర్ల కుటుంబాలను రోడ్డున పడకుండా కాపాడాలి అన్నారు. మా డిమాండ్లను పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నక్క సాయి ప్రసాద్, యతిరాజు సుబ్రహ్మణ్యం, కత్తి సుబ్బయ్య, నక్క భార్గవ మనోహర్, మలిశెట్టి కోటేశ్వరరావు, కోటపాటి సురేంద్రబాబు , నామ నరసింహులు, వక్కల రామసుబ్బయ్య, వినీత్ కుమార్, చింతల హరీష్, తదితరులు పాల్గొన్నారు



# కూటమి పార్టీ డోర్ టు డోర్ కార్యక్రమం గురించి మంత్రితో చర్చించిన, పరిశీలకులు

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి,శనివారపు మోహన్ రెడ్డి

సిద్ధవటం (ప్రజా సీమ )

కూటమి పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే డోర్ టు డోర్ కార్యక్రమం ఈనెల 27వ తేదీ నుండి 45 రోజులు పాటు జరగబోవు కార్యక్రమం గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారిని కలిసి పలు విషయాలు చర్చించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు శనివారం మోహన్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుండి 45 రోజులపాటు జరగబోవు డోర్ టు డోర్ కార్యక్రమం గురించి ఆత్మకూరు నియోజకవర్గం లో అన్ని మండలాల్లో అన్ని గ్రామాలలో కూటమి నాయకులతో కలిసి ప్రతి ఇంటి కెళ్ళి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు





# ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు ప్రభుత్వమే చేపట్టాలి.

## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ఆర్టీసీ జేఏసీ వినతి

పీలేరు ప్రజాసీమ:

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ జేఏసీ చేపట్టిన రెండవ దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా అన్నమయ్య జిల్లా పీలేరు ఆర్టీసీ డిపోలో జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం (19-07-2026) వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేట్ సంస్థల ద్వారా కాకుండా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని, లేదా ఆర్టీసీ ద్వారానే కొనుగోలు చేసి నిర్వహించాలని జేఏసీ నాయకులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే ఆర్టీసీ సంస్థ భవిష్యత్తు, ఉద్యోగుల ఉపాధి భద్రతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడంలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోందని, సంస్థను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల ప్రయోజనాలు, సంస్థ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తమ వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పీఎస్ఎం రాజు, కేవీ రమణ, సీవీ రమణ, ఆదినారాయణ, జీఎస్ మన్యం, ఎంహెచ్ నాయుడు, వీపీ నాయుడు, రామయ్య, రఘు, ఏఆర్ చంద్ర, శ్రీనివాసులు, ఎం. రమేష్, పీసీ భాషా తదితరులు పాల్గొన్నారు. అలాగే పీలేరు ఆర్టీసీ డిపోకు చెందిన అధిక సంఖ్యలో ఉద్యోగులు హాజరై జేఏసీ ఉద్యమానికి మద్దతు తెలిపారు.



# నలుగురు జూదరులు అరెస్టు

## 14,066/నగదు స్వాధీనంఎస్సై హారిక

సిద్ధవటం ప్రజా సీమ


మండలంలోని వంతాటిపల్లి ఎస్సీ కాలనీ సమీపాన నలుగురు వ్యక్తులు జూదం ఆడుతున్నట్టు సమాచారం రావడంతో మా సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని సిద్ధవటం మండల ఎస్సై హారిక తెలిపారు ఈ సందర్భంగా ఆమె స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం సాయంత్రం మాట్లాడుతూ కడప నగరానికి చెందిన 4 వ్యక్తులు ఎస్సీ కాలనీ సమీపాన జూదం ఆడుతున్నట్టు రహస్యసమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి వారి వద్ద ఉన్న 14,066 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై హారిక తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు



# నాణ్యత లేని విత్తన విక్రయాలపై రైతు ఫిర్యాదు.

## -కంపెనీపై చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో మొర.


కాకినాడ జిల్లా(ప్రజా సీమ )







నాణ్యత లేని విత్తనాల విక్రయాల కారణంగా తాను తీవ్రంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ గొల్లప్రోలుకు చెందిన మొగలి వీరబాబు అనే రైతు సోమవారం గ్రీవెన్స్ లో అధికారులకు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. సుమారు మూడు నెలలు క్రితం స్థానిక శ్రీనివాస ఏజెన్సీలో ఎస్ ఎస్ సీడ్స్ కంపెనీకి చెందిన వివిధ రకాల కూరగాయల విత్తనాలు కొనుగోలు చేసి2 ఎకరాల్లో సాగు చేసినట్లు తెలిపాడు. అయితే విత్తనాలు సరిగా మొలకెత్తకపోవడంతో ఆశించిన దిగుబడి రాలేదని దీంతో తాను రూ.2 లక్షలకు పైగా నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేసాడు. పెట్టుబడి కూడా దక్కకపోవడంతో పంట సాగు నిమిత్తం చేసిన అప్పులు తీర్చలేని పరిస్థితి ఏర్పడిందని అధికారుల మందు బోరుమన్నాడు. కంపెనీ ప్రతినిధులు,డిస్ట్రిబ్యూటర్‌ను పలుమార్లు సంప్రదించినప్పటికీ సమస్యను పరిష్కరించలేదని తెలిపాడు. నకిలీ విత్తనాల కారణంగా తనతో పాటు దోస, ఇతర కూరగాయల విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేసిన పలువురు రైతుల పరిస్థితి తన వలె దయానియంగా మారిందన్నారు. నకిలీ విత్తనాల కారణంగా అప్పుల పాలైన తమను ఆదుకునే న్యాయం చేయాంటూ తహసిల్దార్ వెంకట భాస్కర్ కు వినతిపత్రం అందజేశాడు. బిల్లులు,కొనుగోలు ఆధారాలను సమర్పించిన రైతుతనకు జరిగిన నష్టాన్ని పరిశీలించి తగిన నష్టపరిహారం అందించాలని రైతు వీరబాబు అధికారులకు మొరపెట్టుకున్నాడు. మూడు నెలల క్రితం శ్రీ శ్రీనివాసాఏజెన్సీ నుండి కొనుగోలు చేసిన విత్తనాల బిల్లులు,ప్యాకెట్లు బ్యాచ్ నెంబర్లు తేదీలతో సహా అధికారులకు చూపించి న్యాయం చేయాలంటూ అధికారులు కోరాడు.



# మదనపల్లెలో పర్యటించిన జిల్లా ఇన్చార్జి మంత్రి జనార్ధన్ రెడ్డి

## - అపూర్వ స్వాగతం పలికిన పచ్చిపాల తులసి రామకృష్ణ దంపతులు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలో సోమవారం జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సోమవారం పర్యటించారు. పట్టణంలోని ఎన్.జె.ఆర్ కళ్యాణ మండపంలో 2026 పదవ తరగతి,ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఇన్చార్జ్ మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హాజరయ్యారు. ఇందులో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు మంత్రిని శాలువాతో సత్కరించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తులసి రామకృష్ణ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాను మంత్రి సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబుల సహకారంతో జిల్లాను అగ్రపథంలో నిలుపుతున్నారని కొనియాడారు. మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి సంపూర్ణ సహకార అందిస్తున్నారని వెల్లడించారు. వీరిద్దరి కలయికలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని వారు స్పష్టం చేశారు. వీరితోపాటు టిడిపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,రూరల్ మండల అధ్యక్షుడు దేవరింటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సచివాలయ ఉద్యోగి సుదర్శన్ బాబు


## - పరామర్శించిన మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి

మదనపల్లె (ప్రజా సీమ)



: పొన్నీటిపాళ్యం టిడిపి గ్రామకమిటీ అధ్యక్షుడు బెల్లం కిట్ట అల్లుడు,పొన్నీటిపాళ్యం పంచాయతీ వెల్ఫేర్ అసిస్టెంట్ సుదర్శన్ బాబు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి పట్టణంలోని విశ్వ కిరణ్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి ఆసుపత్రికి వెళ్లి సుదర్శన్ బాబును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సుదర్శన్ బాబు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను,కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని,త్వరితగతిన కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం సుదర్శన్ బాబుతో మాట్లాడి ధైర్యం చెప్పి,త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామ అధ్యక్షుడు బెల్లం కిట్టన్నతో మాట్లాడి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అవసరమైన సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు,స్నేహితులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో పొత్తు పార్టీల సమన్వయంపై చర్చ.







## . స్థానిక ఎన్నికలపై ప్రభావం ఉంటుందా?

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ ప్రతినిధి )**

పిఠాపురం లో ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. సెప్టెంబర్ నుంచి ఎన్నికల కసరత్తు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జనసేన--తెలుగుదేశం పార్టీల పొత్తు, క్షేత్రస్థాయి సమన్వయంపై చర్చ సాగుతోంది.

పొత్తు విజయవంతంకావాలంటే నాయకత్వ స్థాయిలోనే కాకుండా గ్రామ, వార్డు స్థాయిలో కూడా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య సమన్వయం ఉండాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ కోసం ఎన్నాళ్లుగానో పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు.
అయితే పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితి దీనికి భిన్నంగా ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 2014 నుంచి పార్టీ కోసం కష్టపడ్డ స్థానిక నాయకులు, కార్యకర్తలకు ఆశించిన స్థాయిలో ప్రాధాన్యం దక్కడం లేదని, ఇటీవల చేరిన వారికి ఎక్కువ అవకాశాలు లభిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల కొంతమంది సీనియర్ నాయకులు అసంతృప్తితో దూరంగా ఉంటున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది.
అంతేకాకుండా, గ్రూపు రాజకీయాలు పెరుగుతున్నాయనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తు పార్టీల పనితీరుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇటీవల జనసేన నేత మనోహర్ చేసిన సమన్వయానికి సంబంధించిన వ్యాఖ్యలు కూడా ఈ చర్చకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చాయి. పొత్తు బలంగా కొనసాగాలంటే ఇరు పార్టీల కార్యకర్తల మనోభావాలను గౌరవిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో పిఠాపురం ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోని పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించి, ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించే చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు కోరుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ప్రతి విద్యార్థిని క్రమశిక్షణ తప్పనిసరి

## సైబర్ నేరాల పట్ల అపరమ్మత్తంగా ఉండాలి

## విద్యార్థినిలకు అవగాహన ఎస్సై హారిక

**సిద్ధవటం, ప్రజా సీమ**

ప్రతి విద్యార్థిని సైబర్ నేరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ హారిక విద్యార్థినిలకు అవగాహన కల్పించారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో ఆదివారం సాయంత్రం కడప జిల్లా ఎస్పీ ఆదేశాలతో అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా సిద్ధవటం మండల ఎస్సై హారిక మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఉన్నతమైన స్థాయికి వెళ్లాలంటే క్రమశిక్షణ తప్పనిసరి అని సూచించారు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దని ఏదైనా ఆపద వస్తే 100 డయల్ కు ఫిర్యాదు చేయాలని సూచించి సలహాలు సూచనలు అందించారు విద్యార్థినిలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కిడ్స్ పంపిణీ చేపట్టారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లీలావతి విద్యార్థినిలు సిబ్బంది పాల్గొన్నారు



# నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి ఏఐవైఎఫ్ నాయకుల విజ్ఞప్తి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షులు విజయన్,జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేసు,సహాయ కార్యదర్శి మాధవ్ మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో రోజురోజుకీ నిరుద్యోగ యువత సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి విజ్ఞప్తి చేస్తూ,మదనపల్లి ప్రాంతానికి కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు మరియు కంపెనీలను ఆహ్వానించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే,ఏర్పాటయ్యే కంపెనీలలో స్థానిక యువతకు ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మదనపల్లి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించి,ప్రైవేట్ మరియు ఇతర రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఏఐవైఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సాయి,దావీద్,సయ్యద్,వరప్రసాద్ పాల్గొన్నారు.




# 166 మంది మిట్స్ విద్యార్థినులకు ఏఐసీటీఈ మెరిట్ స్కాలర్‌షిప్స్

## - ఛాన్సలర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి అభినందనలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని (మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు బి.టెక్ చదువుతున్న 166 మంది విద్యార్థినిలకు ఏఐసీటీఈ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి), న్యూఢిల్లీ మెరిట్ స్కాలర్‌షిపప్స్ పొందినట్లు వైస్ ఛాన్సల్లర్ డాక్టర్ సి.యువరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకోవాలనే ఆలోచన,తెలివితేటలు ఉండి ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరమవుతున్న అమ్మాయిలకు ఏఐసీటీఈ స్కాలర్‌షిప్ పేరిట భరోసా కల్పిస్తోందన్నారు. ఆర్థికంగా అండగా నిలవడానికి అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) న్యూఢిల్లీ వారు ఇంజినీరింగ్ చదువుతున్న అమ్మాయిల కోసం ప్రగతి స్కాలర్షిప్ పేరుతో స్కాలర్‌షిప్‌లు ఏర్పాటు చేసిందన్నారు. ఎంపిక అయిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ.83 లక్షలు అందించినట్లు ఆయన అన్నారు. స్కాలర్‌షిప్‌లు అందుకున్న విద్యార్థులను మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సల్లర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సల్లర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,సీనియర్ మేనేజర్- స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సమీనా,విభాగాధిపతులు మరియు తదితరులు అభినందనలు తెలియజేశారు.




# ఇంటర్‌లో 967 మార్కులు సాధించిన జోయ తస్లీమ్‌కు 'షైనింగ్ స్టార్' అవార్డు

**పీలేరు ప్రజాసీమ :**

అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థిని ఎస్. జోయ తస్లీమ్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో సీఈసీ గ్రూపులో 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఈ అత్యుత్తమ ఫలితాలను గుర్తిస్తూ విద్యార్థినికి "షైనింగ్ స్టార్" అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మరియు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె. నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఆర్. సుధానంద రెడ్డి, ప్రిన్సిపల్ కె. నాగార్జున రెడ్డి, డైరెక్టర్లు పీ. జనార్ధన్ రెడ్డి, ఎస్. చంద్రశేఖర్, ఎం. లోకేశ్వర్ రెడ్డి, ఎన్. చంద్రశేఖర్ నాయుడు విద్యార్థిని జోయ తస్లీమ్‌ను అభినందించారు. విద్యార్థిని సాధించిన ఈ విజయం కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చిందని, కష్టపడి చదివితే ఉన్నత ఫలితాలు సాధించడం సాధ్యమేనని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో జోయ తస్లీమ్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.




# టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు





## సుమారు 150 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరిక

## టిడిపి పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి ఇంచార్జ్ & కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు (ప్రజా సీమ**

)రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి, యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఓబులవారిపల్లి మండలానికి చెందిన చిన్న ఓరుం పాడు పంచాయతీ కమ్మపల్లి హరిజనవాడ జ్ఞానం పల్లి మరియు అరుంధతివాడ మరియు హరిజనవాడ కు చెందిన సుమారు 150 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరడం జరిగింది. ఈ చేరికలలో భాగంగా మొదటగా పార్టీల్లో చేరుతున్నటువంటి గ్రామస్తులతో ముక్కా రూపానంద రెడ్డి సమావేశమై వారికి అండగా ఉంటానని భరోసానిచ్చి అనంతరం ఒక్కొక్కరికి టిడిపి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లా పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా సుపరిపాలన కొనసాగిస్తున్న సందర్భంగా అలాగే రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధి చూసి ఆకర్షితులై నేడు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, మన కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో పార్టీలోకి విచ్చేసినటువంటి వారికి ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని అలాగే వారి యొక్క గ్రామంలో గాని పంచాయతీలో గానీ ఏ సమస్యని కూడా పరిష్కరించడానికి నేను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన భరోసానిస్తూ మరొకసారి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ లో చేరిన వారు బొమ్ము నరేంద్ర , బొమ్ము నాగేష్ , బొమ్ము వినోద్ గారు, బొమ్ము శాంతీశ్వర్, బొమ్ము ఈరయ్య, కొప్పుల సుబ్బారాయుడు, బొమ్ము సూర్య గారు, బొమ్ము శివశంకర్ గారు, లింగం రాజశేఖర్, లింగం నరసింహ, సిగమాల సుబ్బరాయుడు, బొమ్ము వెంకటేష్ , కొప్పుల నరసింహులు, పంట పెంచలయ్య, మొలతాటి సుబ్బారాయుడు గారు, మొలతాటి సుబ్రమణ్యం, మొలతాటి నరసింహులు, బొమ్ము వినోద్ కుమార్, కొప్పుల వెంకటలక్ష్మమ్మ తో పాటు పలువురు కుటుంబ సభ్యులు టీడీపీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. అలాగే మొగిలి రామకృష్ణ , మొగిలి వెంకటమ్మ, పంట ఈశ్వరయ్య , పాలేటి నారాయణ , కొప్పుల సుబ్బరాయుడు, అయ్యోరి రవి, బొమ్ము సుధ, దన్యాసి నిషాంత్, దన్యాసి భాస్కర్ , మణ్యం మదన్ మోహన్ , బొమ్ము పవన్, బొమ్ము నరసింహులు , ధూసి పెంచలయ్య, బొమ్ము నీలకంఠ, బొమ్ము రవి, బొడ్డు జయప్రకాష్ , బత్తల సురేష్ రామదాసు, మొసలికొప్ప నాగయ్య, పంట నారాయణ, పంట శిరీష , గుండాల శివ, ప్రభు అయ్యోరి, అయ్యోరి చిన్నయ్య , చండా చిన్నయ్య , గేద మనోహర్, సీఆర్ఎం శ్రీరాములు , అయ్యోరి మల్లి, మడగలం సుదర్శనం, చిత్వాని వెంకటరమణ , చిత్వాని వెంకటసుబ్బయ్య గారు, చిత్వాని పుల్లయ్య, చిత్వాని సుధాకర్, చిత్వాని శంకర్, చిత్వాని వెంకటేష్ , చిత్వాని సుబ్రహ్మణ్యం, చిత్వాని శివరామ్, చిత్వాని పెంచలయ్య గారు, చిత్వాని హరిబాబు తదితరులు పార్టీలో

# దస్తావేజు లేఖకుల నిరాహార దీక్ష..

## ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన

**పీలేరు ప్రజసీమ :**

అన్నమయ్య జిల్లా పీలేరులో రాష్ట్ర దస్తావేజు లేఖకుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు దస్తావేజు లేఖకులు సోమవారం నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరవధిక నిరాహార దీక్షను ప్రారంభించారు. ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలు దస్తావేజు లేఖకుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని, రిజిస్ట్రేషన్ సేవలను ప్రైవేటీకరించే చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో కొత్తగా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు నిలిపివేయాలని, దస్తావేజు లేఖకులకు గతంలో ఉన్న లైసెన్సులను పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది దస్తావేజు లేఖకులు, వారి కుటుంబ సభ్యులు ఉపాధి కోల్పోయే ప్రమాదంలో ఉన్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఈ నెలాఖరు వరకు నిరాహార దీక్షలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరాహార దీక్షలో పీలేరు ప్రాంతానికి చెందిన దస్తావేజు లేఖకులు, సంఘ నాయకులు, సభ్యులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



ప్రజాసీమ

# జాతీయ అవార్డు రావడం మెగా విజయం



మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా రూపొందించిన 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రం జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును సొంతం చేసుకుంది. గ్రామీణ నేపథ్యంతో, కొత్త నటీనటులతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రతిష్టాత్మక 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో రెండు అవార్డులు గెలుచుకుని తెలుగు సినీ పరిశ్రమకు మరోసారి గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లో చిత్రబృందం ప్రత్యేక సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా మాట్లాడిన నిర్మాత నిహారిక కొణిదెల తన ఆనందాన్ని భావోద్వేగంతో పంచుకున్నారు. తమ కుటుంబానికి జాతీయ అవార్డులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ.. సరిగ్గా 36 ఏళ్ల క్రితం మా నాన్న నాగబాబు నిర్మాతగా రూపొందించిన తొలి చిత్రం 'రుద్రవీణ' మూడు జాతీయ అవార్డులు అందుకుంది. ఇప్పుడు నేను నిర్మాతగా పూర్తి బాధ్యతతో నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' కూడా రెండు జాతీయ అవార్డులు గెలుచుకోవడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. మా కుటుంబ చరిత్ర మరోసారి పునరావృతమైనట్టుగా అనిపిస్తోంది' అని తెలిపారు. నేషనల్ అవార్డు సాధించాలనే లక్ష్యంతో ఈ సినిమాను ప్రారంభించలేదని, అయితే దర్శకుడు యదు వంశీ చెప్పిన కథ విన్న తర్వాత ఈ చిత్రాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే బలమైన కోరిక తనలో కలిగిందని నిహారిక వెల్లడించారు. ఇప్పుడు ఆ కల నిజం కావడం ఎంతో సంతృప్తినిస్తోందని చెప్పారు. ఈ అరుదైన విజయంపై మెగాస్టార్ చిరంజీవి కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేశారని, ఆయన నుంచి వచ్చిన ప్రశంసలు తనకు మరింత ప్రేరణనిచ్చాయని నిహారిక తెలిపారు.

# నా మాటలు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు




కె ర్యాంపు, అబ్సెషన్ వ్యాఖ్యలపై కిరణ్ అబ్బవరం

తన చిత్రం 'కే–ర్యాంప్', హాలీవుడ్ మూవీ 'అబ్సెషన్' కథలు ఒకేలా ఉంటాయని కామెంట్ చేసి నెటిజన్ల ట్రోలింగ్‌కు గురయ్యారు హీరో కిరణ్ అబ్బవరం. అయితే, తన మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని, ఆ హాలీవుడ్ చిత్రాన్ని కించపరిచే ఉద్దేశం తనకు లేదంటూ తాజాగా ఆయన వివరణ ఇచ్చారు. తన తదుపరి చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' ప్రమోషన్లలో భాగంగా ఈ వివాదంపై ఆయన స్పందించారు. నా మాటలను ఎందుకు నెగెటివ్‌గా తీసుకుంటున్నారో అర్థం కావడంలేదు. ఈ మధ్య నా స్నేహితులు ఫోన్ చేసి 'అబ్సెషన్' సినిమా చూశావా? అని అడిగారు. షూటింగ్‌లో బిజీగా ఉండి చూడలేదని చెప్పా. ఆ సినిమాలో కూడా 'కే–ర్యాంప్' తరహాలోనే ఒక అమ్మాయి.. అబ్బాయి వెంటపడుతుందని చెప్పారు. దానికి నేను 'అయితే మన సినిమా, వాళ్లలా రూ.1500 కోట్లు సాధించలేకపోయింది' అని నవ్వుతూ బదులి చ్చా. అంతేగాని నేను ఆ రెండింటినీ పోల్చలేదు. ఈ వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు తీవ్రంగా పరిగణించి, నన్ను ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. నా సినిమా కంటే కూడా ఇతర చిత్రాలను నేను ఎక్కువగా గౌరవిస్తాను. 'అబ్సెషన్'.. 'కె –ర్యాంప్' కంటే చాలా పెద్ద హిట్ సినిమా. ప్రపంచవ్యాప్తంగా దానికి మంచి గుర్తింపు ఉంది. ఆ చిత్రాన్ని నేను ఏమాత్రం కించప ఁరచలేదు. నేను అన్న మాటలను పూర్తిగా చూస్తే అసలు విషయం అర్థమవుతుంది అని కిరణ్ స్పష్టం చేశారు. ఇక, కర్రీ బార్కర్ దర్శకత్వంలో వచ్చిన 'అబ్సెషన్' ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించింది. కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా, జైన్స్ నాని దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'కె–ర్యాంప్' సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 27.50 కోట్లు రాబట్టింది. ప్రస్తుతం కిరణ్ అబ్బవరం రవి నంబూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'చెన్నై లవ్ స్టోరీ'లో నటిస్తున్నారు. గౌరీ ప్రియ హీరోయిన్‌గా మెరవనున్నారు. ఈ మూవీ జులై 24న థియేటర్లలో విడుదల కానుంది.

## కొరియన్ కనకరాజులో




## రాసా గుమ్మడి పాట విడుదల

'మాస్ మెచ్చే అన్ని అంశాలు ఉన్న సినిమా 'కొరియన్ కనకరాజు అన్నారు దర్శకుడు మేర్లపాక గాంధీ. ఆయన దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ హీరోగా నటించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. రితికా నాయక్ కథానాయిక. సత్య కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఆగస్టు 7న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ఈ చిత్ర రెండో గీతాన్ని విడుదల చేశారు. 'రాసా గుమ్మడి' అంటూ రాయలసీమ జాతర నేపథ్యంలో సాగే ఈ మాస్ పాటకు తమన్ స్వరాలు సమకూర్చారు. కాసర్ల శ్యామ్ సాహిత్యమందించారు. నల్గొండ గద్దర్ ఆలపించారు. ఈ పాటలో వరుణ్ – దక్ష నగార్కర్ వేసిన మాస్ స్టెప్పులు.. వాళ్లిద్దరి కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచాయి. వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. 'ఈ పాట అందరికీ నచ్చిందనుకుంటున్నా. మా పెద్దనాన్న చిరంజీవిని దృష్టిలో పెట్టుకుని ఈ పాటకి డ్యాన్స్ చేశా' అన్నారు. 'ఇందులో వరుణ్ యాక్షన్.. సత్యతో కలిసి చేసిన కామెడీ.. అన్నీ అలరిస్తాయని అన్నారు మేర్లపాక గాంధీ.

# వరుస సినిమాలతో మమతా బైజు బిజీ



'ప్రేమలు' సినిమాతో సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన అందాలభామ మమితాబైజు ఇప్పుడు అన్ని భాషల్నీ కవర్ చేస్తూ వరుసపెట్టి సినిమాలు చేస్తున్నది. అగ్రహీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి ఆమె నటించిన 'జననాయగన్' చిత్రం ఈ నెల 23న విడుదలకానున్న విషయం తెలిసిందే. ఇక సూర్యతో ఆమె నటించిన తెలుగు సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఆగస్ట్ 14న విడుదల కానున్నట్టు తెలుస్తున్నది. దర్శకుడు వెంకీ అట్లూరి ఫ్యామిలీ, లవ్ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. ఇక మలయాళంలో మమితా నటించిన 'బెత్లెహం కుటుంబ యూనిట్' ఆగస్ట్ 21న రిలీజ్ కానుంది. ఫహాత్ ఫాజిల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో మమత సరికొత్త పాత్రలో కనిపించనున్నది. నివిన్ పౌలీ హీరో. ఈ విధంగా విజయ్, సూర్య, నివిన్‌పౌలీ వంటి ప్రముఖ నటుల సినిమాల్లో నటిస్తూ అద్భుతమైన కెరీర్‌ని కొనసాగిస్తున్నది మమితా బైజు.

# సోషల్ మీడియాకు దూరంగా ఉంటే.. హాయిగా ఉంది

## నటి ఐశ్వర్య లక్ష్మి వెల్లడి

సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వల్ల ప్రాణం హాయిగా ఉందని కేరళ సోయగం ఐశ్వర్య లక్ష్మి అన్నారు. తాజా ఇంటర్వ్యూలో తాను చేస్తున్న సినిమాల గురించి, సోషల్ మీడియా గురించి ఆసక్తికరంగా మాట్లాడారామె. 'ఒకప్పుడు సోషల్‌మీడియాలో చురుగ్గా ఉండేదాన్ని. కానీ నా ఫొటోలు మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన కామెంట్లు పెట్టి కొందరు నన్ను బాధపెట్టారు. వాళ్ల వల్ల అంతా నన్ను ద్వేషిస్తున్నట్టు అనిపించేది. ఇప్పుడు సోషల్‌మీడియాకు దూరంగా, ప్రేక్షకులకు దగ్గరగా ఉంటున్నా. వందకోట్లు ఇచ్చినా మళ్లీ సోషల్ మీడియా జోలికి మాత్రం పోను' అంటూ తెగేసి చెప్పింది ఐశ్వర్య లక్ష్మి. తన తాజా సినిమా 'గట్టాకుస్తీ 2' గురించి మాట్లాడుతూ 'గట్టాకుస్తీ 2' మంచి విజయం సాధించిందని అంతా అంటుంటే ఆనందంగా ఉంది. స్త్రీ,పురుష సమానత్వాన్ని ప్రతిబింబించే సినిమా అది. అందుకే అది నా మనసుకు దగ్గరైన సినిమా.' అంటూ ఐశ్వర్యలక్ష్మి ఆనందం వెలిబుచ్చింది. ప్రస్తుతం ఓ ఫీమేల్ సెంట్రిక్ మూవీలో పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నది ఐశ్వర్యలక్ష్మి. 'తీవియన్ పాట్రు', 'లవ్' అనే వెబ్ సిరీస్‌లు కూడా ఈ అమ్మడి చేతిలో ఉన్నాయి. త్వరలో తెలుగు ప్రేక్షకులను కూడా ఈ అందాలభామ పలకరించనున్నదని టాక్.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma